Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 13] AMARAVATI, TUESDAY, MARCH 28, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 28th March, 2017.

L. A. Bill No. **13** of 2017.

**A BILL FURTHER TO AMEND THE RIGHT TO FAIR COMPENSATION AND TRANSPARENCY IN LAND ACQUISITION, REHABILITATION AND RESETTLEMENT ACT, 2013 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth Year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Act, 2017. Short title and commencement

(2) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint.

**2.** In the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (hereinafter referred to as the principal Act), in its application to the State of Andhra Pradesh in section 2, in sub-section (2), after the second proviso, the following proviso shall be added, namely:- Amendment to section 2. Act 30 of 2013.

"Provided also that the acquisition of land for the projects listed in section 10A and the purposes specified therein shall be exempted from the provisions of the first proviso to this sub-section".

**3.** In the Principal Act, after Chapter III, the following new Chapter shall be inserted, namely:- Insertion of new Chapter III A.

## "CHAPTER III A

## PROVISIONS OF CHAPTER II AND CHAPTER III NOT TO APPLY TO CERTAIN PROJECTS

**Power of State Government to exempt certain projects.**

**10A.** The State Government may, in the public interest, by notification in the Andhra Pradesh Gazette, exempt any of the following projects from the application of the provisions of Chapter II and Chapter III of this Act, namely:-

(a) such projects vital to national security or defence of India and every part thereof, including preparation for defence or defence production;

(b) rural infrastructure including electrification;

(c) affordable housing and housing for the poor people;

(d) industrial corridors set up by the State Government and its undertakings (in which case the land shall be acquired up to one kilometer on both sides of designated railway lines or roads for such industrial corridor); and

(e) infrastructure projects, including projects under public-private partnership where the ownership of the land continues to vest with the Government:

Provided that the State Government shall, before the issue of notification, ensure the extent of land for the proposed acquisition keeping in view the minimum land required for such project.".

Insertion of new section 23A.

**4.** In the principal Act, after section 23, the following section shall be inserted, namely:-

"Award of Collector without enquiry in case of agreement of interested persons:-

**23A.** (1) Notwithstanding anything contained in section 23, if at any stage of the proceedings, the Collector is satisfied that all the persons interested in the land who appeared before him have agreed in writing on the matters to be included in the award of the Collector in the form prescribed, he may, without making further enquiry, make an award according to the terms of such agreement.

(2) The determination of compensation for any land under sub-section (1) shall not in any way affect the determination of compensation in respect of other lands in the same locality or elsewhere in accordance with the other provisions of this Act.

Act 16 of 1908.

(3) Notwithstanding anything contained in the Registration Act, 1908, no agreement made under sub-section (1) shall be liable to registration under that Act."

Amendment of section 24.

**5.** In the principal Act, in section 24, in sub-section (2), after the existing proviso, the following proviso shall be inserted, namely:-

"Provided further that in computing the period referred to in this sub-section, any period or periods during which the proceedings for acquisition of the land were held up on account of any stay or injunction issued by any Court or the period specified in the award of a Tribunal for taking possession or such period where possession has been taken but the compensation is lying deposited in a Court or in any designated account maintained for this purpose, shall be excluded.".

**6.** In the principal Act, after section 31, the following section shall be inserted, namely:- Insertion of new section 31A.

"Payment of Lump sum amount by State Government for its linear nature projects.

**31A.** Notwithstanding anything contained in this Act, it shall be competent for the State Government to pay, whenever the land is to be acquired for its own use is less than an extent of one hundred acres or whenever the land is to be acquired in case of projects which are linear in nature as referred to in proviso to sub-section 4) of section 10, as Rehabilitation and Resettlement cost, such lump sum amount equal to fifty per cent of the amount of compensation as determined under section 27 to the affected families.".

**7.** In the principal Act, in section 40, in sub-section (2), after the words "approval of Parliament", the words "or to comply with the directions given by the Central Government to the State Government" shall be added. Amendment of section 40.

**8.** In the principal Act, for section 87, the following section shall be substituted, namely:- Substitution of section 87.

"Offences by Government officials.

**87.** Where an offence under this Act has been committed by any person who is or was employed in the Central Government or the State Government, as the case may be, at the time of commission of such alleged offence, the Court shall take cognizance of such offence provided the procedure laid down in section 197 of the Code of Criminal Procedure, 1973 is followed.". Act 2 of 1974.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Parliament has enacted the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act 2013 and it came into force with effect from 01-01-2014. It provides for Land Acquisition in a transparent manner, and just and fair compensation to the land loosers / affected families whose lands have been acquired or proposed to be acquired, including the acquisition of lands required for important National Projects, Industries purpose and other public purposes etc.

While the Act contains certain innovative features like Social Impact Assessment and Food Security, Higher Compensation and Rehabilitation and Resettlement award along with Land Acquisition award etc., to check in-discriminatory acquisition of land of farmers and to provide proper rehabilitation to affected families, at the same time the process of land acquisition specially for projects requiring early completion in view of strategic importance for development has become lengthy and time consuming.

The State of Andhra Pradesh aims to grow at a very fast rate. For this purpose, with the help of Government of India, in various mega projects in the sectors of infrastructure, communications, constructions of National High ways, New Railway Lines, Port facilities etc., have been sanctioned. All these projects require that the land is made available immediately, otherwise there will be high escalation in the costs and also the benefits of development will be delayed considerably harming the interest of the general public.

Therefore, the Government have decided to amend the said Act suitably with the objective of making land available for important projects, at the same time, without compromising the provisions of higher compensation to the farmers and of rehabilitation and resettlement, thus striking a balance between justice to the affected persons and catering to the needs of the growing economy. The major amendment relates to providing exemption to certain projects that is,-

(a) vital national security or defence of India and every part thereof, including preparation for defence or defence production;

(b) rural infrastructure including electrification;

(c) affordable housing and housing for the poor people;

(d) industrial corridors set up by the State Government and its undertakings; and

(e) infrastructure projects from the application of the provisions of Chapter II (Social Impact Assessment) and Chapter III (provisions of Food Security) from the Act.

This Bill seeks to give effect to the above decisions.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER,
(REVENUE, REGISTRATION & STAMPS)

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1, 3 and 4 of the Bill authorize the Government to issue notification or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act and such rules so made or notifications issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the State Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

K.E.KRISHNA MURTHY
DEPUTY CHIEF MINISTER,
(REVENUE, REGISTRATION & STAMPS)

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017, after it is passed by both the Houses of the State Legislature may be reserved by the Governor for the consideration and assent of the President, under article 254 (2) of the Constitution of India.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER,
(REVENUE, REGISTRATION & STAMPS)

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, మార్చి 28వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2017 లోని 13వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో భూసేకరణ, పునరావాసము మరియు పునర్ నిర్ధారణలో సబబైన నష్టపరిహారము మరియు పారదర్శకతకైన హక్కు చట్టము, 2013ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును, భూసేకరణ, పునరావాసము మరియు పునర్ నిర్ధారణలో సబబైన నష్టపరిహారము మరియు పారదర్శకతకు హక్కు (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికివచ్చును.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

2013లోని 30వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) భూసేకరణ, పునరావాసము మరియు పునర్ నిర్ధారణలో సబబైన నష్టపరిహారము మరియు పారదర్శకతకు హక్కు చట్టము, 2013ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో, 2వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లోని రెండవ వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అంతేకాక ఇంకనూ, 10ఏ పరిచ్ఛేదములోని జాబితాలో చేర్చబడిన ప్రాజెక్టులకు భూసేకరణ మరియు అందు నిర్దిష్టపరచబడిన ప్రయోజనములు ఈ ఉపపరిచ్ఛేదపు మొదటి వినాయింపు యొక్క నిబంధనల నుండి మినహాయించవలెను."

కొత్త అధ్యాయము 3ఏ.ను చొప్పించుట.

3. ప్రధాన చట్టము యొక్క అధ్యాయము-3 తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

## అధ్యాయము-3ఏ.

## కొన్ని ప్రాజెక్టుల విషయములో అధ్యాయము-2 మరియు అధ్యాయము-3 యొక్క నిబంధనలు వర్తించకుండుట.

కొన్ని ప్రాజెక్టులను మినహాయించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు గల అధికారము.

10-ఏ. ప్రజాహితము దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజిటులో అధిసూచన ద్వారా ఈ చట్టము యొక్క అధ్యాయము-2 మరియు అధ్యాయము-3ల యొక్క నిబంధనల వర్తింపు నుండి ఈ క్రింది ప్రాజెక్టులను మినహాయించవచ్చును, అవేవనగా:-

(ఎ) రక్షణ లేదా రక్షణ ఉత్పత్తి తయారీతోసహా జాతీయ భద్రత లేదా భారతదేశ రక్షణ మరియు అందలి ప్రతి భాగమునకు ప్రధానమైనట్టి ప్రాజెక్టులు;

(బి) విద్యుదీకరణతోసహా గ్రామీణ మౌలిక సదుపాయాలు;

(సి) అందుబాటులో గృహ నిర్మాణము మరియు పేదలకు గృహవసతి;

(డి) రాష్ట్ర ప్రభుత్వము మరియు దాని యాజమాన్య సంస్థలచే ఏర్పాటు చేయబడు పారిశ్రామిక కారిడార్లు (హోదా కల్పించబడినట్టి అట్టి పారిశ్రామిక కారిడార్ కొరకైన రైల్వేలైనులు లేదా రోడ్లు యొక్క రెండు వైపుల ఒక కిలో మీటరు వరకు సేకరించబడిన భూమి విషయంలో): మరియు

(ఇ) భూమి యొక్క స్వామ్యత్వము ప్రభుత్వమునందు నిహితమైనపుడు పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యము క్రింద ప్రాజెక్టులతోసహా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు;

అయితే, అట్టి ప్రాజెక్టు కొరకు అవసరమైన కనిష్ఠభూమిని దృష్టి యందుంచుకొని ప్రతిపాదిత భూసేకరణ విస్తీర్ణమును, అధిసూచనను జారీచేయుటకు ముందుగా, రాష్ట్ర ప్రభుత్వము సమకూర్చవలెను.

23ఏ కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

4. ప్రధానచట్టము యొక్క 23వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

"హితము కలిగిన వ్యక్తుల కరారు విషయంలో విచారణ జరుపకుండానే కలెక్టరు యొక్క తీర్పు.

23ఏ (1) 23వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, శాసనిక చర్యలు ఏదశలో ఉన్నప్పటికిని కలెక్టరు, తన సమక్షమున హాజరై, విహితపరచబడునట్టి ప్రరూపములో తన తీర్పులో చేర్చబడవలసిన వ్రాతపూర్వకమైన విషయాలను హితము కలిగిన వ్యక్తులు అంగీకరించినపుడు, ఆయన సంతృప్తి చెందినయెడల ఎటువంటి తదుపరి విచారణను చేపట్టకుండానే కరారు యొక్క షరతులకు లోబడి తన తీర్పును వెల్లడించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని భూమికి నష్టపరిహారమును నిర్ధారించుటలో, అదే స్థానిక ప్రాంతంలోని లేదా ఇతర చోట, ఈ చట్టపు ఇతర నిబంధనలననుసరించి ఇతర భూముల విషయంలో నష్టపరిహారాన్ని నిర్ధారించడంలో ఏవిధంగాను ప్రభావాన్నిచూపదు;

1908లోని 16వ చట్టము.

(3) రిజిస్ట్రీకరణ చట్టము, 1908లో ఏమి ఉన్నప్పటికిని, ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఏ కరారు ఆ చట్టము క్రింద రిజిస్ట్రీకరణ చేయబడుటకు తగి ఉండదు;

24వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టము యొక్క 24వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము(2)లో ప్రస్తుతమున్న వినాయిపు తరువాత, ఈ క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా:-

"అంతేకాక ఇంకనూ, ఈ ఉపపరిచ్ఛేదములో పేర్కొనబడిన కాలావధిని లెక్కించుటలో, ఏదేని న్యాయస్థానముచే జారీ చేయబడిన నిలుపుదల ఉత్తరువు లేదా

నిషేదాజ్ఞ వలన నిలిచిపోయిన శాసన ప్రక్రియల వలన భూసేకరణలోని కాలావధి లేదా కాలావధులను లేదా స్వామ్యత్వమును పొందుటలో, ట్రిబ్యునలు తీర్పులో నిర్దిష్ట పరచబడిన కాలావధి. అయితే, న్యాయస్థానంలో లేదా ఈ ప్రయోజనం నిమిత్తం హోదా కల్పించబడిన, నిర్వహించబడిన అక్కౌంటులో డిపాజిటుచేయబడినట్టి కాలావధిని మినహాయించవలెను".

6. ప్రధాన చట్టము యొక్క 31వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:- 31ఏ కొత్తపరిచ్ఛేదమును చొప్పించుట.

రాష్ట్ర ప్రభుత్వము తన ప్రాజెక్టుల మాదిరి స్వభావం గల ప్రాజెక్టులకు, ఏక మొత్తంగా చెల్లింపుచేయుట.

31ఏ. ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని రాష్ట్ర ప్రభుత్వము ఒక వంద ఎకరాలకు తక్కువైన భూమిని తన సొంత వినియోగం కొరకు సేకరించినపుడెల్లను లేదా వ్యధిత కుటుంబాలకు 27వ పరిచ్ఛేదము క్రింద నిర్థారించబడిన నష్టపరిహార మొత్తంలో యాభై శాతానికి సమానమైన దానిని ఏక మొత్తంగా పునరావాస లేదా పునర్ నిర్ధారణ ఖర్చుగా, 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4)కు గల వినాయింపులో పేర్కొనబడిన అదేమాదిరి స్వభావంగల ప్రాజెక్టుల విషయంలో భూమిని సేకరించవలసి వచ్చినపుడు, ఏక మొత్తంగా చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం సమర్థత కలిగి ఉండవలెను".

7. ప్రధాన చట్టము యొక్క 40వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో "పార్లమెంటు యొక్క ఆమోదము" అను పదముల తరువాత "లేదా రాష్ట్రప్రభుత్వమునకు కేంద్రప్రభుత్వముచే ఇవ్వబడిన ఆదేశములను పాటించుటకు" అను పదములను చేర్చవలెను. 40వ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టము యొక్క 87వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది పరిచ్ఛేదమును ఉంచవలెను. అదేదనగా:- 87వ పరిచ్ఛేదమునకు సవరణ.

"ప్రభుత్వ అధికారులచే అపరాధములు.

87. ఈ చట్టము క్రింది అపరాధమును, ఆరోపిత అపరాధము జరిగిన సమయములో కేంద్ర ప్రభుత్వ లేదా సందర్భానుసారముగా రాష్ట్ర ప్రభుత్వములో నియమించబడిన ఎవరేని వ్యక్తి చేసిన లేదా చేయుటకు ఉద్దేశించినపుడు. క్రిమినలు ప్రక్రియాస్మృతి 1973 యొక్క 197వ పరిచ్ఛేదములో నిబంధించబడిన ప్రక్రియను అనుసరించి, న్యాయస్థానము అట్టి అపరాధమును సంజ్ఞేయము చేయవలెను.". 1974లోని 2వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

పార్లమెంటు, భూసేకరణలో సముచితమైన నష్టపరిహారం మరియు పారదర్శకతకు హక్కు, పునరావాసకల్పన మరియు పునర్ నిర్ధారణ చట్టం, 2013ను చేసింది. ఇది 01-01-2014 నుండి అమలులోకి వచ్చింది. భూసేకరణను ఒక పారదర్శక రీతిలో నిర్వహించి, ముఖ్యమైన జాతీయ ప్రాజెక్టులు, పరిశ్రమల నిమిత్తం మరియు ఇతర ప్రజా ప్రయోజనాలకు అవసరమైన భూములతోసహా సేకరించబడిన లేదా సేకరించడానికి ప్రతిపాదించబడిన భూములను కోల్పోయిన వారికి/నష్టానికి గురైన కుటుంబాలకు న్యాయమైన, సముచితమైన నష్టపరిహారాన్ని అందజేయడానికి ఇది వీలుకల్పిస్తుంది.

రైతుల భూములను విచక్షణారహితంగా సేకరించడాన్ని నిరోధించి, నష్టానికి గురైన కుటుంబాలకు తగిన నష్టపరిహారాన్ని అందించడానికై సామాజిక ప్రభావ మదింపు మరియు ఆహార భద్రత, అధిక నష్టపరిహారం మరియు పునరావాసకల్పన, మరియు భూసేకరణ అవార్డుతో పాటు పునర్ నిర్ధారణ అవార్డు వంటి కొన్ని వినూత్న లక్షణాలను చట్టం కలిగియుండగా, అదే సమయంలో అభివృద్ధి కొరకు వ్యూహాత్మక ప్రాధాన్యత దృష్ట్యా, ప్రత్యేకించి త్వరగా పూర్తి చేయవలసిన అవసరం ఉన్నట్టి ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ సుదీర్ఘమయినది గానూ మరియు కాలాహరణమైనది గానూ పరిణమించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత వేగంగా వృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకోవడమయింది. దీని నిమిత్తం, భారత ప్రభుత్వ సహాయంతో మౌలిక సదుపాయాలు, ప్రసారాలు, జాతీయ ప్రధాన రహదారుల నిర్మాణం, కొత్త రైల్వేలైనులు, ఓడరేవు సదుపాయాలు మొదలైన రంగాలలో అనేక మెగా ప్రాజెక్టులను మంజూరు చేయడమైనది. ఈ ప్రాజెక్టులన్నింటికి అవసరమయిన భూమిని వెంటనే లభ్యంగా ఉంచాలి. లేనట్లైతే, ఖర్చులు పెరిగిపోతాయి. అభివృద్ధి ప్రయోజనాలకు కూడా గణనీయమైన జాప్యం కలుగుతుంది. సాధారణ ప్రజా ప్రయోజనాలకు హాని వాటిల్లుతుంది.

అందుచేత, ముఖ్యమైన ప్రాజెక్టుల కొరకు భూములను లభ్యంగా ఉంచే ఉద్దేశంతో మరియు అదే సమయంలో రైతులకు అధిక నష్టపరిహారం, పునరావాస కల్పన మరియు పునర్ నిర్ధారణ నిబంధనలకు రాజీపడకుండా సదరు చట్టాన్ని తగిన విధంగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ విధంగా, నష్టానికి గురైన వ్యక్తులకు న్యాయం చేకూర్చడం మరియు వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాలను సమకూర్చడానికి మధ్య సమతుల్యాన్ని పాటించడానికి వీలవుతుంది. ప్రధాన సవరణ కొన్ని ప్రాజెక్టులకు మినహాయింపును సమకూర్చేందుకు సంబంధించినది, అనగా,-

(ఎ) కీలక జాతీయ భద్రత లేదా భారతదేశ రక్షణ మరియు రక్షణ కొరకు సంసిద్ధం కావడం లేదా రక్షణ ఉత్పత్తితో సహా అందులోని ప్రతి భాగం;

(బి) విద్యుద్దీకరణతో పాటు గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన;

(సి) అందుబాటులో గృహ నిర్మాణం మరియు గ్రామీణ ప్రజలకు గృహవసతిని సమకూర్చడం;

(డి) రాష్ట్ర ప్రభుత్వం మరియు దాని అనుబంధ సంస్థలు ఏర్పాటుచేసిన పారిశ్రామిక కారిడార్లు;

(ఇ) చట్టము యొక్క అధ్యాయము-2 (సామాజిక ప్రభావంపై నిబంధనలు అవగాహన) మరియు అధ్యాయము-3 (ఆహార భద్రత నిబంధనలు) వర్తింపు నుండి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు; గురించి

పై లక్ష్యాలను సాధించడానికై ఈ బిల్లును ఉద్దేశించడమయినది.

కె.ఇ.కృష్ణమూర్తి

ఉపముఖ్యమంత్రి

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండములు 1, 3 మరియు 4 వాటిలో నిర్ధిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు, మరియు నియమములు చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి. అట్లు జారీచేయబడిన అధిసూచనలు మరియు చేయబడిన నియమములు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసన మండలి సమక్షంలో ఉంచవలెను. మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానముగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

కె. ఇ. కృష్ణమూర్తి
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

భూసేకరణ, పునరావాసము మరియు పునర్ నిర్ధారణలో సబబైన నష్టపరిహారము మరియు పారదర్శకతకు హక్కు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2017, రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము గవర్నరు ప్రత్యేకించవలెను.

కె. ఇ. కృష్ణమూర్తి
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి.

కె. సత్యనారాయణ రావు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.